29 లోగా లైఫ్ సర్టిఫికెట్లను అందజేయాలి

ప్రజాశక్తి- పార్వతీపురం

పింఛనర్లు తమ లైఫ్ సర్టిఫికేట్లను ఈ నెల 29లోగా సమర్పించాలని జిల్లా ఖజానా అధికారి ఎ.మన్మథరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంకా కొంతమంది పింఛనర్లు తమ లైఫ్ సర్టిఫికేట్లను సమర్పించ లేదని ఆయన పేర్కొన్నారు. లైఫ్ సర్టిఫికేట్లను సమర్పించని పింఛనర్లంతా ఈనెల 29లోగా ఆన్‌లైన్‌లో సమర్పించాలని ఆయన సూచించారు. అన్ని ఖజానా కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి సేవలు అందిస్తామని చెప్పారు. కదలలేని స్థితిలో ఉన్న వారి వివరాలు ఖజానా కార్యాలయాల్లో తెలియజేయాలని, వారి లైఫ్ సర్టిఫికేట్లు ఆన్‌లైన్ చేసేందుకు ఖజానా అధికారులు సహకరిస్తారని అన్నారు. సకాలంలో లైఫ్ సర్టిఫికేట్ అందజేసి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శివరాంపురం వద్ద నిలిచిపోయిన వంతెన పనులు

వంతెన నిర్మాణానికి రూ.5.85 కోట్లు

తీరనున్న 8 గ్రామాల ప్రజల వెతలు

ప్రజాశక్తి - సాలూరు

దశాబ్ద కాలంగా అసంపూర్తిగా మిగిలిపోయిన శివరాంపురం వంతెనకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. 2009లో కాంగ్రెస్ హయాంలో వేగావతి నదిపై వంతెన నిర్మాణానికి రూ.3 కోట్లతో పనులు జరిగాయి. అయితే నిర్మాణ కాంట్రాక్టరు మరణించడంతో పనులు నిలిచి పోయాయి. ఫలితంగా 8 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని డిప్యూటీ సిఎం రాజన్నదొర మిగిలిపోయిన వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయడానికి రూ.5.85 కోట్లు మంజూరు చేయించారు. త్వరలో దీనికి సంబంధించిన భూమి పూజ చేయనున్నారు. శివరాంపురం, పారన్నవలస గ్రామాల మధ్య వేగావతి నదిపై వంతెన నిర్మాణాన్ని తిరిగి ప్రారంభించనున్నారు. వర్షాకాలంలో భారీ వర్షాలు పడినప్పుడల్లా నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో శివరాంపురం, పారన్నవలస, రొంగలివానివలస, రొంపిల్లి, మిర్తివలస గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయేవి. ఫలితంగా ఆ గ్రామాల ప్రజలు సాలూరు పట్టణానికి రావాలంటే అనేక వ్యయప్రయాసలకు గురయ్యే పరిస్థితి వుండేది. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాజన్నదొర ఆ గ్రామాల్లో పర్యటించినప్పుడు ప్రజలు అసంపూర్తి వంతెన గురించి చెప్పడంతో ఆయన సిఎం జగన్ మోహన్ రెడ్డి దృష్టికి సమస్య తీవ్రతను తీసుకెళ్ళారు. దీంతో అసంపూర్తి వంతెన నిర్మాణానికి మార్గం సుగమయింది.

ఎంఐజి ప్లాట్ల కేటాయింపు

సాలూరు : జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌లో ప్లాట్లు కోసం దరఖాస్తు చేసిన వారికి సోమవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం బుడా అధికారులు ఆన్‌లైన్ లాటరీ పద్ధతిలో ప్లాట్ల కేటాయించారు. 2మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, కమిషనర్ పి.ప్రసన్నవాణి చేతులు మీదుగా ప్లాట్లు అందజేశారు.

రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనుల్లో పాల్గొన్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, రైల్వే అధికారులు

రైల్వే స్టేషను ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

స్థానిక రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. అమృత్ భారత్ స్టేషను పథకంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రారంభం, శంఖుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. రూ.14.76కోట్లుతో ఈ స్టేషన్ అభివృద్ధి పనులు జరగనున్నాయి. కార్యక్రమంలో కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ పార్వతీపురం రైల్వే స్టేషన్ పనులు చారిత్రాత్మకమ, అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు వస్తాయనిచెప్పారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి వల్ల పార్వతీపురం, చుట్టు పక్కల అన్ని రంగాల్లో అభివృద్ధికి దోహదం జరుగుతుందని, తద్వారా ఆర్థిక పురోగతికి నాంది పలుకుతుందని అన్నారు. 22 ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తాయని పేర్కొన్నారు. రవాణా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, రైల్వే చీఫ్ మెకానికల్ ఇంజనీర్ కెకెపి గుప్తా, సీనియర్ డివిజనల్ ఇంజినీర్ సంజయ్‌కుమార్ మీనా, చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ పి రవికిరణ్, స్టేషన్ సూపరింటిండెంట్ పి.శ్రీనివాసరావు, వివిధ పార్టీల ప్రతినిధులు డి జగదీష్, బి.విజయచంద్ర, శ్రీనివాసరావు, నిమ్మక జయరాజు, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఎం.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

డబ్ల్యుటిఒతో ఒప్పందాలకు వ్యతిరేకంగా

రైతు, కార్మికసంఘాలు ధర్నా

- రైతు మృతికి మోడీయే కారణం
- పలుచోట్ల నిరసనలు, ట్రాక్టర్లతో ర్యాలీ

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

దేశంలో కార్మిక, కర్షకుల ప్రయోజనాలకు భంగం కలిగించే ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ)తో ప్రభుత్వాలు చేసుకుంటున్న ఒప్పందాలను తీవ్రంగా వ్యతిరేకించాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా చైర్మన్ బంటు దాసు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పాత బస్టాండ్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్న రైతాంగ పోరాటానికి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు పోరాటంలో మరణించిన శుభ్‌కరణ్‌సింగ్‌కు నష్టపరిహారం చెల్లించాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధర చట్టబద్ధత చేయాలని, అన్ని పంటలకు కాలపరిమిత లేకుండా ఎంఎస్‌పి ఇవ్వాలని కోరారు. విద్యుత్ సంస్కరణను ఉపసంహరించుకోవాలని, 26 లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని, ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో నిధులను పెంచాలని కౌలు రైతులకు కౌవులకు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ నుండి పంట నష్ట పరిహారాలు ప్రభుత్వ బీమా పథకాలు మొదలగువి వర్తింపచేయాలని పై డిమాండ్లతో పాటు కర్షక, కార్మిక, వ్యవసాయ కార్మికులకు అవసరమైన చట్టాలను చేయమని ఐక్య కార్యాచరణ సంఘం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నా పెడచెవిన పెట్టి డబ్ల్యూటిఒ ఒప్పందం ప్రకారం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ బంటు దాసు, రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.వర్మ, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి లక్ష్మునాయుడు, శ్రామిక మహిళా సంఘం నాయకులు వి.ఇందిరా, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి రమణమూర్తి, నాయుడు, భాషా, గిరిజన సంఘం నాయకులు రంజిత్ కుమార్, జి.సారయ్య, సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి పాల్గొన్నారు.

బలిజిపేట : ఢిల్లీలో రైతు ఉద్యమకారుడు శుబ్‌కరణ్ సింగ్‌పై నరేంద్ర మోడీ ప్రభుత్వం పాల్పడిన కర్కాశ ఉన్మాద దాడిని రైతు కార్మిక సంఘాల సమన్వయ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని రైతు సంఘం మండల కార్యదర్శి బలగ సత్యనారాయణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మథరావు అన్నారు. ఎస్.కె.ఎం, కార్మిక సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బలిజిపేటలో సోమవారం నిరసన రాస్తారోకో జరిగింది. ఈ

ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్‌కెఎం జిల్లా కన్వీనర్ బంటు దాసు

సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలో రైతులు చేపడుతున్న పోరాటం పట్ల బిజెపి మోడీ ప్రభుత్వం చాలా నిరంకుశంగా వ్యవహరిస్తుందని, గత పోరాటంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్న రైతుల పట్ల ఇటువంటి తీవ్రమైన దాడులకు పాల్పడడం అమానుషమని మండిపడ్డారు. రైతు ఉద్యమకారుడు శుబ్ కరణ్ సింగ్‌ను మోడీ ప్రభుత్వం హత్య చేసే చర్యను ఖండిస్తున్నామని, రైతులపై కాల్పులకు కారకులైన పోలీసులను తీవ్రంగా శిక్షించాలని, చనిపోయిన రైతు కుటుంబానికి నష్టపరిహారం ఇచ్చి ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమనాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని పార్లమెంట్లో మద్దతు ధరల చట్టం చేయాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెన్నెల వేణు, రైతు సంఘం మండల నాయకులు బి.భానుమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆవు సాంబమూర్తి, ఆటో యూనియన్ నాయకులు రామారావు, ప్రజా సంఘాల నాయకులు దుర్గారావు, రైతు కూలి సంఘం నాయకులు మామిడి సింహాద్రి నాయుడు, రైస్ మిల్లు కార్మికులు పాల్గొన్నారు.

పాచిపెంట : సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘం మండల అధ్యక్షులు మాదిరెడ్డి తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో మండలంలోని కొత్తవలస, మిర్తివలస ప్రాంతాల్లో ట్రాక్టర్లతో నిరసన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరంకుశత్వం వల్ల రైతులు బలైపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీల కతీతంగా రాష్ట్రం, రైతాంగ అభివృద్ధికి ప్రజలంతా మోడీ విధానాలను ఎండగట్టాలని, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. పోలీసు కాల్పుల్లో యువరైతు శరణ్‌సింగ్ మరణం చాలా బాధాకరమన్నారు. అసువులు బాసిన రైతాంగం స్ఫూర్తితో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భవిష్యత్ పోరాటాలకు ప్రజలంతా సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు బొంగు కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం.గణేష్, రమేష్, ఆదినారాయణ, సిఐటియు నాయకులు కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

పాచిపెంటలో ట్రాక్టర్లతో ర్యాలీ చేస్తున్న రైతులు : బలిజిపేటలో రాస్తారోకో చేస్తున్న రైతు, కార్మికసంఘాల నాయకులు

ఇంకెన్నాళ్లు గిరిజనులు పోరాడాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి

ప్రజాశక్తి - సాలూరురూరల్

పోడు, అన్‌సర్వేడ్ భూములను సాగు చేసుకుకంటున్న గిరిజనులకు నేటికీ సాగు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని, పట్టాల కోసం వారు ఇంకెన్నాళ్లు పోరాడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి ప్రశ్నించారు. పట్టాల మంజూరు చేయాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గిరిజనులు చేస్తున్న ధర్నానుద్దేశించి ఆదివారం ఆయన మాట్లాడారు. గిరిజనులు సాగు చేస్తున్న అన్‌సర్వేడ్ పోడు భూములకు పట్టాలివ్వాలని గత కొన్నేళ్లుగా పోరాడుతున్న జిల్లేడువలస, గాదిల వలస, బొర్రపనుకువలస గిరిజనులకు పట్టాలివ్వ కుండా ఒక గాదిలవలస వాసులకే పట్టాలివ్వడం అధికారుల ఉద్దేశమేమిటో అర్థమవు తుందని విమర్శించారు. ఈ కారణాలన్నింటికీ బాధ్యులైన గతంలో పనిచేసిన తహశీల్దార్ బాలమురళీకృష్ణ, విఆర్ఒ కృష్ణమూర్తిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని ఆరు రోజులుగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గిరిజనులు ధర్నా నిర్వహిస్తుంటే అధికారులకు చీమకుట్టినట్లు యినా లేకపోవడం దారుణమన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయ కుండా గిరిజనులను మోసగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, గిరిజనులకు పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో అటవీ, డి పట్టాలు ఇవ్వాలని, సర్వేలు చేసి ఏళ్లు గడుస్తున్నా నేటికీ పట్టాలు పంచడం లేదని, గిరిజనులందర్నీ అధికారుల చుట్టూ తిప్పుతున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లేడువలస, బొర్రపనుకు వలస గిరిజనులకు ఇచ్చిన హామీ ప్రకారం పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, లేకుంటే మరో పోరాటానికి సిద్ధపడతారని తెలిపారు.

గిరిజనులకు న్యాయం చేస్తాం : తహశీల్దార్

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. కృష్ణమూర్తి

స్థానిక తహశీల్దార్ ఎం.ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ మార్చి 10లోగా గిరిజనులకు పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. గతంలో అక్రమాలకు పాల్పడ్డ వారిపై కలెక్టరుకు నివేదిక ఇచ్చి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సీదరపు అప్పారావు, మండల అధ్యక్ష కార్యదర్శులు వంతల సుందరరావు, గెమ్మెల జానకీరావు, కమిటీ సభ్యులు కూనేటి చినబాబు, కంచురి బంగారురాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి తాడంగి గాసి, నర్సింగరావు, బర్ల అప్పారావు, నాగేశ్వరరావు, వంశీ పాల్గొన్నారు.

గిరిజనులను మోసగించిన అధికారులపై చర్యలు : తీసుకోవాలి

పార్వతీపురంరూరల్ : సాలూరు మండలంలో ఆదివాసీ గిరిజనులను మోసగించిన తహశీల్దార్, విఆర్ఒలపై చర్యలు తీసుకోవాలని, గిరిజనులకు అన్యాయం చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ నాయకులు జి.వెంకటరమణ, కె.రామస్వామి, వి.ఇందిర డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఐటిడిఎ పిఒలకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నార్లవలస పంచాయతీ జిల్లేడువలస, బొర్రపనుకువలస, అన్నమరాజువలస పంచాయతీ గాదెలవలసకు ఒకేసారి పట్టాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం చేయకుండా అప్పటి తహశీల్దార్ బాలమురళీకృష్ణ, విఆర్ఒ కృష్ణమూర్తి వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఒక్క గాదిలవలస గిరిజనులకే పట్టాలు పంపిణీ చేసి మిగిలిన గ్రామాల గిరిజన రైతులకు అన్యాయం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదేమని గిరిజనులు అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి రోజుల తరబడి తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారన్నారు. కావున ఇచ్చిన హామీని తుంగలోకి తొక్కి గిరిజన రైతులకు అన్యాయం చేసిన తహశీల్దార్, విఆర్ఒలపై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

జనసేనకు టికెట్ కేటాయింపు పై పరిశీలన

- మాకొద్దంటున్న జనసైనికులు
- చంద్రబాబును కలిసిన టిడిపి శ్రేణులు
- స్పష్టత ఇవ్వని అధినేత

ప్రజాశక్తి -పాలకొండ

పాలకొండ టిడిపి టికెట్‌పై ఇంకా స్పష్టత రావడం లేదు. తొలి జాబితాలో తెలుగుదేశం అభ్యర్థిని ప్రకటించకపోవడంతో పార్టీ కేడర్‌లో గందరగోళం మొదలైంది. ఇన్‌ఛార్జి నిమ్మక జయకృష్ణకు టికెట్ వద్దు అంటూ ఆయన వ్యతిరేక వర్గీయులు గట్టిగానే పట్టు పడుతున్నారు. టిడిపి నాయకులు పడాల భూదేవికి వాళ్ళు మద్దతుగా నిలుస్తున్నారు. సీతంపేట మండలానికి చెందిన వ్యక్తికి టికెట్ ఇవ్వాలన్న మరో నినాదం తెర మీదకు తీసుకుని వచ్చి గేదెల రవి, హిమరిక ప్రసాద్, సవర మాలయ్య, సవరతోట ముఖలింగం పేర్లు తెర మీదకు తీసుకొచ్చారు. అయితే జయకృష్ణకు తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకట్రావు ఆశీస్సులతో పాటు పార్టీలో మెజారిటీ వర్గం జయకృష్ణకు మద్దతుగా నిలుస్తున్నారని తెలుస్తోంది. దీంతో తెలుగుదేశం పార్టీలో గ్రూపులు ఉండడంతో శ్రీకాకుళం ఉమ్మడి జిల్లా నుంచి జనసేనకు పాలకొండ సీట్ కేటాయిస్తే గ్రూపుల పోరుకు కళ్లెం వేసినట్లు అవుతుందని పార్టీ నాయకత్వం ఆలోచనలో పడినట్లు తెలుస్తుంది. అయితే పాలకొండ టికెట్ కేటాయింపు తమకు వద్దు అని జనసైనికులు, జనసేన నేతలు తమ నాయకుడు నాదెండ్ల మనోహర్‌కు, అలాగే టిడిపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడును కోరినట్లు తెలుస్తుంది. పాలకొండ నియోజకవర్గంలో తమకు అనుకూలంగా లేదని జనసైనికులు చెప్పినట్లు సమాచారం.

అధినేతను కలిసిన టీడీపీ శ్రేణులు:

శ్రీకాకుళంలో జరిగిన టిడిపి రా కదలిరా సభకు వచ్చిన తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును నియోజకవర్గ నేతలు నిమ్మక జయకృష్ణ, నియోజకవర్గ నేతలు కలిసి ఇక్కడి సమాచారం పూర్తిగా అందించినట్లు తెలుస్తుంది. వైసిపిని ఓడించాలంటే టీడీపీ నేతలే బరిలో ఉండాలని, అందుకే జయకృష్ణకు టికెట్ ఇవ్వాలని కోరినట్లు సమాచారం. అయితే దీనిపై చంద్రబాబు పూర్తి భరోసా ఇవ్వనట్లు తెలుస్తుంది. మరో రెండు రోజుల్లో ఈ విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

జగనన్నకు చెబుదాంకు 140 వినతులు

ప్రజాశక్తి - పార్వతీపురం

స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల పలు సామాజిక, వ్యక్తిగత అంశాలపై 140 అర్జీలు అందజేశారు. ప్రజలు తెలియజేసిన సమస్యలకు అధికారులు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపాలని ఇన్‌ఛార్జ్ జాయింటు కలెక్టరు సి.విష్ణుచరణ్ జిల్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవనాయుడు, ఆర్‌డిఒ కె.హేమలత ప్రజల నుండి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో అన్ని విభాగాలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులపై న్యాయం చేస్తాం : ఎస్‌పి

పార్వతీపురంరూరల్ : స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ, ఎఎస్పీ(అడ్మిన్)తో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల రాతపూర్వక అర్జీలను స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, జాబ్

అర్జీలను స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ విష్ణుచరణ్

మోసాలు మరియు ఇతర సమస్యల గురించి ప్రజలు వినతులను ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో 6 ఫిర్యాదులు అందాయి. స్పందనలో ఎఎస్పీ(అడ్మిన్) డాక్టర్ ఓ.దిలీప్ కిరణ్, ఎస్‌బి సిఐ సిహెచ్.లక్ష్మణరావు, డిసిఆర్‌బి సిఐ సిహెచ్.వాసునాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐటిడిఎలో....

సీతంపేట : సమస్యలు పరిష్కరించాలని పలువురు గిరిజనులు స్పందనలో వినతులు సమర్పించారు. సోమవారం గిరిజన స్పందన ఐటిడిఎలో పిఒ కల్పనా కుమారి ఆధ్వర్యంలో జరిగింది. పారబొంతుకు చెందిన పోలయ్య డి-పట్టా ఇప్పించాలని కోరారు. పెద్దూరుకు చెందిన సుందరరావు మినీ అంగన్‌వాడీ భవనం మంజూరు చేయాలని కోరారు. సవర గొయిదికి చెందిన రవి పెట్రోల్ బంకులో పంపు బాయ్ ఉద్యోగం ఇప్పించాలని విన్నవించారు. సన్యాసిపేటకు చెందిన మౌనిక కుట్టు మిషన్ మంజూరు చేయాలని కోరారు. ఎగువ బందలోయకు చెందిన దుర్గారావు విద్యుత్ సదుపాయం కల్పించాలని కోరారు. తుంబలిగూడకు చెందిన బద్రి కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని విన్నవించారు. గదబపేటకు చెందిన సత్యనారాయణకు కొండపోడు పట్టా ఇప్పించాలని కోరారు. స్పందన కార్యక్రమానికి 35 విన్నతులు వచ్చాయి. కార్యక్రమంలో ఎపిఒ రోషిరెడ్డి, డిడి అన్నదొర, ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింహాచలం, డిప్యూటీ డిఇఒ లిల్లీరాణి, సిడిపిఒ రంగలక్ష్మి, పిహెచ్ఒ గణేష్, పిఎఒ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆశాల సమస్యల పరిష్కారానికి చర్యలు

డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు అన్నారు. ఆశా కార్యకర్తల విధి నిర్వహణలు, సమస్యలపై ఆశా కార్యకర్తలు, ఆశా నోడల్ అధికారులకు గ్రీవెన్స్ సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సిల వారీగా విధులకు సంబంధించి ఆశా కార్యకర్తల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలోకి వచ్చే ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ, ఆశా కార్యకర్తల జాబ్ చార్ట్ పరిధిలో లేని విధులు, ఆసుపత్రిలో రాత్రి పూట విధుకు, మందుల కిట్లు, క్యారియర్స్ తీసుకొని వెళ్లి తదితర ఇబ్బందులను ఆశా కార్యకర్తలు నివేదించారు. రోగులను రిఫర్ ఆసుపత్రులకు తీసుకెళ్లేటప్పుడు ఆశా కార్యకర్తలకు అక్కడ నిరీక్షణ గది ఏర్పాటు చేయాలని కోరారు. ఈ అంశాలపై సంబంధిత అధికారులతో సమన్వయం జరిపి తగు కార్యాచరణ చేపడతామని డిఎంహెచ్ఒ అన్నారు. ఆశా కార్యకర్తలకు వారి జాబ్ చార్ట్ పరిధిలో లేని విధులకు తావివ్వకుండా వారికి తగు మార్గ నిర్దేశం చేయాలని ఆశా నోడల్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిఎంఒ డాక్టర్ టి. జగన్ మోహనరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినోద్ కుమార్, డెమో సన్యాసిరావు,హెచ్ఈ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఐటిడిఎ వద్ద బైఠాయించిన భాషావాలంటీర్లు

మార్చి, ఏప్రిల్‌లో కొనసాగించాలి

ఐటిడిఎ వద్ద మాతృభాషా వాలంటీర్ల ధర్నా

ప్రజాశక్తి - సీతంపేట

స్థానిక ఐటిడిఎ పరిధిలో గల మాతృభాష విద్యా వాలంటీర్లను మార్చి, ఏప్రిల్ నెలలు కొనసాగించాలని ఐటిడిఎ వద్ద ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో వాలంటీర్లు సోమవారం ధర్నా చేపట్టారు. తొలుత ర్యాలీ చేపట్టి, అనంతరం ఐటిడిఎ బైఠాయించార. ఈ సందర్భంగా 2024-25 విద్యా సంవత్సరాలు జూన్‌లో రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఐటిడిఎ ముఖద్వారం నుంచి ర్యాలీగా వెళ్లి దర్బార్ దగ్గర నిరసన చేసి పిఒ కల్పనాకుమారికి వినతిపత్రం సమర్పించారు. ధర్నాకు సీతంపేట, భామిని, కొత్తూరు తదితర మండలాల నుంచి వాలంటీర్లు తరలివచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఎం.లక్ష్మణరావు, కె.భాస్కరరావు, ఆదివాసీ మాతృభాషా వాలంటీర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి సవర డొంబు, జిల్లా అధ్యక్షులు ఎల్లాంగో తదితరులు పాల్గొన్నారు.

3నుంచి దిగువమండ యాత్ర

గుమ్మలక్ష్మీపురం : మార్చి 3నుంచి దిగువమండలో అంగరాడ పెదకొండ నీలమ్మ త్రిరాత్రి యాత్ర మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ యాత్ర సందర్భంగా మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని తెలిపారు.

బిల్లులు చూపుతూ నిరసన తెలుపుతున్న గిరిజనులు

రేషన్ ఇప్పించండి

జిసిసి కార్యాలయం ఎదుట గిరిజనుల ధర్నా

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

డిసెంబర్, జనవరి నెల రేషన్ బియ్యం వెంటనే ఇప్పించాలని గుమ్మ డిఆర్ డిపో పరిధిలో గల ఏగువవాడ గ్రామ గిరిజనులు సోమవారం స్థానిక జిసిసి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ సేల్స్ మాన్ డిసెంబర్, జనవరి నెల రేషన్ సరుకుల బిల్లులు ఇచ్చినా నేటికీ బియ్యం పంపిణీ చేయలేదని తెలిపారు. ఇదే విషయమై సేల్స్‌మాన్‌ను నిలదీయగా బియ్యం లేవని, బియ్యానికి తగిన డబ్బులు ఇస్తానని అంటున్నాడని తెలిపారు. తమకు డబ్బులు వద్దు బియ్యం కావాలంటూ పట్టుబట్టారు. అసలే పేద గిరిజనులు ప్రభుత్వం ఇచ్చిన బియ్యంతోనే జీవనం సాగిస్తున్నామన్నారు. విషయం ఏమిటంటే బియ్యం తూకం వేశాకే ఆ బరువు తగ్గ బిల్లు కూడా ఇవ్వాలి. గిరిజనుల అమాయకత్వం చూసుకొని బియ్యం తూకం వేసి బిల్లు మాత్రమే ఇవ్వారు. ప్రజలకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని మార్కెట్లో అధిక ధరలకు అమ్ముకున్నారని విషయం స్పష్టమవుతుంది. తమ సమస్యను మేనేజర్ కృష్ణప్రసాద్‌కు వివరించారు. చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

1న పాలకొండలో జాబ్ మేళా

ప్రజాశక్తి -పార్వతీపురం

పాలకొండలో జాబ్ మేళాను మార్చి 1న నిర్వహిస్తున్నట్లు ఇన్ ఛార్జ్ జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్ ను విడుదల చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా పాలకొండ శ్రీ సత్య సాయి డిగ్రీ కాలేజీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో ఐటీ, ఫార్మా, హెల్త్, బ్యాంకింగ్, మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్ 13 కంపెనీ ప్రతినిధులు హాజరవుతున్నారని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, ఎంబిఎ చదివిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. అభ్యర్థులు తమ వివరాలు skilluni-verse.apssdc.in వెబ్ సైట్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 6301275511, 70320 60773, 79937 95796 నంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ డిఆర్ఓ జి.కేశవ నాయుడు, ఆర్డీఓ కె.హేమలత, జిల్లా పరిశ్రమల అధికారి ఎంవి కరుణాకర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ జెఎల్ఎన్ మూర్తి, నైపుణ్య అభివృద్ధి అధికారి యు.సాయి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఐక్యతతో జగదీశ్వరిని గెలిపిద్దాం

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

నిజమైన గిరిజన బిడ్డ తోయక జగదీశ్వరిని గిరిజన యువ సంఘం నాయకులంతా ఐక్యంగా ఉండి రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని టిడిపి సీనియర్ నాయకులు తాడంగి కేశవరావు అన్నారు. గుమ్మలక్ష్మీపురంలో గిరిజన యువజనులతో సమావేశం నిర్వహించారు. అనేక ఏళ్ల తర్వాత ఒక గిరిజన మహిళకు కురుపాం ఎమ్మెల్యే టికెట్ కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. గిరిజనుల భవిష్యత్తు జగదీశ్వరి గెలుపు మంచి బాట చూపుతుందన్నారు. గిరిజన సమస్యల పరిష్కారానికి, గిరిజన అభివృద్ధికి ఇది చక్కటి అవకాశమని అన్నారు. ఈ రెండు నెలల పాటు కష్టపడి జగదీశ్వరిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి గిరిజనుడిపైనా ఉందన్నారు.



పార్టీలోకి కండువేసి ఆహ్వానిస్తున్న సంధ్యారాణి

టిడిపితోనే అభివృద్ధి : సంధ్యారాణి

ప్రజాశక్తి - పాచిపెంట

తెలుగుదేశం పార్టీతోనే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మండలంలోని తుమరవల్లి, మిలియా, కంచురు పంచాయితీల్లో సోమవారం మండల టిడిపి అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల గిరిజనులు టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక యువత మాట్లాడుతూ కరెంట్ బిల్లులు, గ్యాస్ రేట్లు, నిత్యవసర వస్తువులు రేట్లు విపరీతంగా పెరిగిపోతున్నాయని, ధరల పెరుగుదలతో జీవనం కష్టమవుతుందని ఆమె ముందు వాపోయారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ కొద్ది నెలల్లో టిడిపి- జనసేన కూటమితో ప్రభుత్వం ఏర్పడుతుందని, గిరిజనులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముఖీ సూర్యనారాయణ, కొత్తల పోలినాయుడు, గొర్లె జగదీష్, దండి మోహన్‌రావు, పలువురు నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్ లేకపోతే భారీ జరిమానాలు

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

సుప్రీం కోర్టు సూచనల మేరకు అన్ని పాత వాహనాలకు హైసెక్యూరిటీ నంబర్ ప్లేట్ లేకపోతే భారీగా అపరాధ రుసుం తప్పదని ఆర్‌టిఒ మల్లికార్జున రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారం రోజుల్లో ఎస్ఐఎఎం పోర్టల్‌లో నిర్ణీత రుసుం చెల్లించి, హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్లు అమర్చుకోవాలని సూచించారు. లేనిచో జిల్లా పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి ఫైన్ వేయనున్నట్లు తెలిపారు. హై సెక్యూరిటీ సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ లేని వాహన యజమానులంతా జిల్లాలో గల మీ వాహనాల షోరూం వద్దకు వెళ్లి ఎస్ఐఎఎం పోర్టల్‌లో నిర్ణీత రుసుం చెల్లించి హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్‌ను బుక్ చేసుకొని తిరిగి వారం రోజుల్లో మీ వాహనాలకు హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్‌ను అమర్చుకోవాలన్నారు.

పిల్లల్లో విద్య నైపుణ్యాలను ఎంఇఒ పరిశీలన

ప్రజాశక్తి - భామిని

షెడ్యూల్ ప్రకారం ప్రతి సబ్జెక్టును బోధిస్తూ, పిల్లల్లో విద్యాప్రమాణాలు మెరుగుపర్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలనీ సీతానగరం ఎంఇఒ ఎస్.దేముడు తెలిపారు. సోమవారం భామిని మండలంలోని బత్తిలి ఎంపిపిఆర్ స్కూల్ సీతానగరం ఎంఇఒ పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతుల నిర్వహణ, పాఠశాల రికార్డు నిర్వహణ, పాఠశాలలో టాయిలెట్ నిర్వహణ, మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. అనంతరం పిల్లలతో వివిధ సబ్జెక్టులు, ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. జబ్లింగ్ విధానంలో వేరొక మండలంలో పాఠశాల నిర్వహణను పూర్తి స్థాయిలో పరిశీలించాల్సి ఉందన్నారు. దీనిలో భాగంగా బత్తిలి ఎంపిపిఆర్ స్కూల్‌ను పరిశీలించానని సీతానగరం ఎంఇఒ -1 తెలిపారు. కార్యక్రమంలో భామిని ఎంఇఒ -2 భాస్కరరావు వున్నారు.

విద్యార్థుల నోట్‌బుక్‌లను పరిశీలిస్తున్న ఎంఇఒ సూరిదేముడు

విద్యార్థుల మరణాల నివారణకు చర్యలు తీసుకోవాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్
29న కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

గిరిజన విద్యార్థుల మరణాల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, జిఎస్‌యు, గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన నిరుద్యోగ సంఘం, ట్రైబల్ రైట్స్ ఫోరం, గిరిజన నాభ్యుదయ సంఘం, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్, అఖిల భారత గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ రైతు సంఘం, సిపిఐ, మానవ హక్కుల సంఘాల నాయకులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈనెల 29న విద్యార్థి సంఘాల నాయకత్వంలో ధర్నా చేయాలని నిర్ణయించారు. ఈమేరకు ఎపి ఎన్జీవో భవనంలో గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పి.రంజిత్ కుమార్ అధ్యక్షతన గిరిజన విద్యార్థుల మరణాలపై "రౌండ్ టేబుల్"సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘాల నాయకులు ఎమ్ .అమర్నాథ్, టి.సాయిబాబు, ఈ.రామకష్ణ, పి.సురేష్, కె.రాజు, బి.రవి కుమార్, ఎ.ప్రభాకర్, పి.రాజశేఖర్, ఇవి నాయుడు, పి.సంఘం, ఎ.చంద్రశేఖర్, ఆర్.లోవరాజు , సిహెచ్ సీతారాం, జె.బంగ్గారాజు తదితరులు మాట్లాడుతూ వారం రోజుల్లో నలుగురు గిరిజన విద్యార్థులు మరణించినా జిల్లా అధికారులు కనీసం పరామర్శ చేయలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. గిరిజన మంత్రి, ఎమ్మెల్యేలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చనిపోయిన గిరిజన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలకు, కళాశాల వసతి గహాల్లో వైద్య సిబ్బందిని నియమించాలని, రెగ్యులర్‌గా మెడికల్ చెకప్ల ,మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు పెంచి పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి.దుర్గా ప్రసాద్, శివ కుమార్, గంగారావు, సింహాచలం, పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల మరణాలపై కమిటీ వేయాలి

కురుపాం : గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల మరణాలపై విశ్రాంతి ఐఎఎస్ అధికారితో కమిటీ ఏర్పాటు వేసి సమగ్ర విచారణ

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

చేపట్టాలని ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర జిల్లా అధ్యక్షులు రోబ్బా లోవరాజు, ఇంటికుప్పల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వారు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో గత పది రోజులుగా వరసగా గిరిజన విద్యార్థుల మరణాలు జరుగుతున్నా కనీసం విచారణ చెయ్యకపోగా, కింద స్థాయి అధికారులను సస్పెండ్ చేయడంతో సరిపెట్టుకోవడం అన్యాయమని అన్నారు. రాష్ట్రంలో చూసుకున్నట్లయితే కేవలం గిరిజన విద్యార్థులు మాత్రమే ఎక్కువగా మరణిస్తున్నారన్నారు. కావున విశ్రాంతి ఐఎఎస్ అధికారితో కమిటీ వేసి సమగ్ర విచారణ చేసి దీనిలోని లోపాలను గుర్తించి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కోరారు. అలాగే ఆశ్రమ పాఠశాలల్లో, కళాశాలల్లో వసతి గృహాల్లో కచ్చితంగా హెల్త్ వాలంటరీలని నియమించాలని, మరణించిన విద్యార్థులు కుటుంబాలకి ఒక ప్రభుత్వ ఉద్యోగం, రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మరణించిన విద్యార్థి కుటుంబాలన్ని కనీసం నేటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పరామర్శించకపోవడం చాలా విచారకరమన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భవిష్యత్తులో గిరిజన విద్యార్థుల మరణాలు జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

గిరిజన విద్యార్థుల మరణానికి బాధ్యులెవరు?

జియ్యమ్మవలస : ఐటిడిఎ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మరణానికి బాధ్యులెవరని ఆదివాసీ గిరిజనాభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్ ప్రభుత్వానికి అధికారులను ప్రశ్నించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో గిరిజన విద్యార్థులు పిట్టల్లా రాలిపోవడానికి కారణం పౌష్టికాహారం లోపమా లేక వైద్య అధికారులు నిర్లక్ష్యంమా తెలియడం లేదని విద్యార్థులకు ఆనారోగ్యంతో ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు తీసుకెళ్తే రోగాన్ని గుర్తించకుండా తూతూమంత్రంగా పరీక్షలు నిర్వహించి పంపిస్తున్నారని అన్నారు. వ్యాధులు ముదిరేంత వరకు పాఠశాలల్లో లేదా వాళ్ల సొంత ఇంట్లో ఉండడం వ్యాధి ముదిరేక అత్యవసర పరిస్థితుల్లో హాస్పటల్లో చేర్పిస్తే అక్కడ సిబ్బంది కానీ, వైద్యాధికారుల సరైన పర్యవేక్షణ లేక విద్యార్థులు మృత్యువాత పడుతున్నారని అన్నారు. దీనికి కేవలం వైద్యాధికారులు నిర్లక్ష్యమే కారణమన్నారు. మరణించిన విద్యార్థి కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలి

బెలగాం : ఇటీవల ఆశ్రమ పాఠశాలల్లో అనారోగ్యంతో మృతి చెందిన గిరిజన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టం పరిహారం చెల్లించాలని గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్లా సురేష్, నాయకులు సీహెచ్ సీతారాం, జట్ల బంగారురాజు ఐటిడిఎ పిఒకు సోమవారం వినతిని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ప్రతి ఆశ్రమ పాఠశాలల్లో ఆదివాసీ ఆరోగ్య సిబ్బందిని నియమించాలని, గిరిజన నిరుద్యోగులకు ప్రత్యేక డీయస్సీ భర్తీ చేయాలని, వసతి గృహాలకు పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులు విడుదల చేయాలని, ఎర్రసామంతవలస, సరాయివలస గిరిజన ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్లు సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెలే జోగారావు, టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్

పదిరోజుల్లో టిడ్కో ఇళ్లు అందజేత

ప్రజాశక్తి -పార్వతీపురంటౌన్

మండలంలోని అడ్డాపుశీలలో రూ.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న టిడ్కో గృహాలను మార్చి మొదటి వారంలో లబ్ధిదారులకు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే అలజంగి జోగారావు, రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం వారు టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ 16 బ్లాకుల్లో 768 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కానున్నాయన్నారు. మార్చి మొదటి వారంలో సుమారు 300 పైచిలుకు పూర్తి చేసిన ఇళ్లతో పాటు మిగతా ఇళ్లను కూడా లబ్ధిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు. గృహ నిర్మాణాలను పూర్తి చేయడమే కాకుండా మిగతా మౌలిక సదుపాయాలను సైతం పూర్తి చేసి లబ్ధిదారులకు ఉచితంగా ఇళ్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, యిండుపూరు గణ్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఎఎంసి డైరెక్టర్లు, స్టేట్ డైరెక్టర్లు, జిల్లా పార్టీ ప్రతినిధులు, సచివాలయం కన్వీనర్లు, వైసిపి సీనియర్ నాయకులు, మున్సిపల్ కమిషనర్, టైట్కో డిపార్ట్మెంట్ ఈఈ, ఏడి, ఏఈ లతో పాటు సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌పై సమీక్ష

ప్రజాశక్తి - వీరఘట్టం

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌పై సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఎస్.సాల్మన్‌రాజ్ సచివాలయాల కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయాల వారీగా కార్యదర్శి నుంచి ఎంతమందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు, ఎంతమంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు, వాటిపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరితగతిన ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ వేగవంతమయ్యేందుకు తమ వంతు కృషి చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి టి.వెంకటరమణమూర్తి, మేజర్ పంచాయతీ ఇఒ వి.రామచంద్రరావు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించాలి

పార్వతీపురంరూరల్ : హాస్టల్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు ఆదేశించారు. ఇటీవల జరిగిన విద్యార్థుల మరణాలపై సమీక్షను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ కార్యాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఇటీవల విద్యార్థుల మరణాలపై వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డాక్టర్ జగన్నాథరావు నివేదికలను పరిశీలించి అందుకు గల కారణాలపై విశ్లేషణ జరిపారు. విద్యార్థుల ఆరోగ్య విషయమై హాస్టల్ సిబ్బంది, వైద్య సిబ్బంది సమన్వయం అవసరమని అన్నారు

మూలవలసలో మూలకు చేరిన కుళాయిలు

ఖాళీ బిందెలతో మహిళలు నిరసన

ప్రజాశక్తి - మక్కువ

మండలంలోని పనసభద్ర పంచాయతీ గ్రామమైన మూలవలసలో ఇంటింటికి కొళాయిల పథకంలో భాగంగా గత ఏడాది కొళాయిలు మూలచేరాయని, తక్షణమే తాగునీరందించాలని ఆగ్రామ మహిళలు సోమవారం రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో వేసిన కుళాయిలు కొన్ని నెలలకే పాడైపోయాయని, దీంతో దాదాపు మూడు నెలల నుంచి సరిగ్గా నీరు రావడం లేదన్నారు. ఇదే విషయంపై పలుమార్లు సర్పంచిని అడగ్గా, అది తమకు సంబంధం లేదని చెప్పారన్నారు. దీంతో జెఇని కలవగా కుళాయిలు వేసేంతవరకే తమ బాధ్యత అని, ఆ తర్వాత కొళాయిలు పాడైనా, ఎటువంటి సమస్యలు వచ్చినా సర్పంచ్, సెక్రటరీలే చూసుకోవాలని చెప్పారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీరందించాలని కోరారు. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పీడిక అసిరి, మాజీ సర్పంచ్ రత్నాల పార్వతమ్మ, పంచాయతీ వార్డుమెంబర్లు మర్రి బుగిలమ్మ, తాడంగి పార్వతి, మర్రి అమ్ముడమ్మ, మర్రి నీలమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కుటుంబానికి పని కల్పించాలి

ప్రజాశక్తి - సీతానగరం

వంద రోజులు దగ్గరలో ఉన్న ప్రతి కుటుంబానికి పనులు కల్పించాలని డ్వామా పీడీ కె.రామచంద్రరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలోనూ జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వందరోజుల్లో అయ్యే వారికి పనులు కల్పించాలన్నారు. 8 గంటల్లోపే పనులు చేయాలన్నారు. జాబు కార్డు తప్పక ఉండాలన్నారు. ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ పనులు ప్రదేశాల్లో పర్యవేక్షణ అనేది ఉండాలన్నారు. సమావేశంలో ఎంపిడిఒ కె.ఈశ్వరరావు, ఎపిఒ ఎ.భాను, ఇసి కృష్ణ మూడు మండలాల ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లం ఊటలు ధ్వంసం

సీతంపేట : స్థానిక ఎస్ఐ ఎం.జగదీష్ నాయుడు తన సిబ్బందితో కుడ్డపల్లి పంచాయతీ గ్రామ సందర్శనకు వెళ్తుండగా కోపరడంగ్ గ్రామ పొలిమేర వద్ద ఉన్న 80 లీటర్ల నాటు సారాను సీజ్ చేసి, 1600 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం చేశారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా నాటు సారా విక్రయించినా, తయారుచేసినా కేసులు తప్పవని హెచ్చరించారు. వాహనాల ద్వారా రవాణా చేస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

బకాయిలు చెల్లించాలి

ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఉపాధి కూలీల ధర్నా

ప్రజాశక్తి - మక్కువ

ఉపాధిహామీ వేతనదారులకు బకాయి వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లి గంగునాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద వేతనదారులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు గత ఐదు వారాలుగా పనిచేస్తున్నప్పటికీ బిల్లులు చెల్లించలేదని, కూలీలకు బిల్లులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికే ఉపాధి పనులు సక్రమంగా జరగకపోవడం వల్ల కూలీలు వలసలు వెళ్లిపోతున్నారని, పనిచేసిన వారికి కూలిరాకపోవడంతో వలసలు వెళ్లిపోవడానికి సిద్ధపడుతున్నారని అన్నారు. వెంటనే డ్వామా పీడీ స్పందించి బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రెండు పూటలా పని రద్దు చేయాలని, ఎంఎంఎస్ యాప్ రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పిట్టల సీతారాం, గిరిజన సంఘం మండల కార్యదర్శి తాడంగి ప్రభాకర్, కూలీలు పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న వేతనదారులు

ఉపాధి పనులు కల్పించాలి

సీతానగరం : వ్యవసాయ కార్మికులకుఉపాధి పనులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఎపిఒ ఎ.భానుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఈశ్వరరావు మాట్లాడుతూ మండలంలో అన్ని పంచాయతీల్లోనూ ఉపాధి పనుల్లేక వేతనదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొన్ని గ్రామాల్లో ఇంకా పనులు ప్రారంభించని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రారంభించిన పంచాయతీల్లో అందరికీ పనులు ఇవ్వడం లేదన్నారు. వెంటనే అన్ని పంచాయతీల్లో పనులు ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ కృష్ణ, సిహెచ్ సూర్యనారాయణ, ఎం.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియో విజయవంతం చేయాలి

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

మార్చి 3న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తెలిపారు. పల్స్ పోలియో నిర్వహణపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఐదేళ్లలోపు గల పిల్లలు 98,991 మంది ఉన్నట్లు అంచనా ఉందన్నారు. వీరందరికీ పోలియో చుక్కలు వేసి పోలియో మహమ్మారి సోకకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు 905 బూత్‌లు, 19 ట్రాన్సిట్ బూత్ లు, 42 మొబైల్ బృందాలు పని చేస్తాయన్నారు. 93 మంది రూట్ సూపర్ వైజర్లుగా నియమించామని చెప్పారు. జిల్లా స్థాయిలో 9 మంది పర్యవేక్షక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. 30 ఇటుకల తయారీ ప్రాంతాలను గుర్తించామని అక్కడ 132 మంది పిల్లలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. పట్టణాల్లో గల 71 మురికివాడల్లో 1768 మంది చిన్నారులు ఉన్నారన్నారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు పడాలని అందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పల్స్ పోలియో పోస్టర్లను విడుదల చేశారు. సమావేశంలో ఇన్‌ఛార్జ్ డిఆర్ఒ జి.కేశవ నాయుడు, ఆర్‌డిఒ కె.హేమలత, డిఎంహెచ్ఒ బి.జగన్నాథరావు, ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయ అధికారి కొయ్యాన అప్పారావు, డిఐఒ ఎం నారాయణరావు, ఆర్‌టిఒ సి.మల్లిఖార్జున రెడ్డి, విద్యాశాఖ ఎడి ఎంఇ రమాజ్యోతి, ఐసిడిఎస్ పీడీ ఎం ఎన్ రాణి, జిల్లా పరిశ్రమల అధికారి ఎంవి కరుణాకర్, ఇపిడిసిఎల్ ఇఇ వి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పోలియో చుక్కలపై అవగాహన కల్పించాలి

వీరఘట్టం : మార్చి 3న నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపిడిఒ ఎస్.సాల్మన్ రాజు, స్థానిక వైద్యాధికారి పి.ఉమమహేశ్వరి, కార్యదర్శులు ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 0-5 ఏళ్ల నిండిన పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు పడేలా చూడాలన్నారు. గ్రామాల్లో వాలంటీర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు శతశాతం నమోదయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో బిటివాడ వైద్య అధికారి ఎస్.నితీష్, ఇఒ రామచంద్రరావు, సచివాలయల కార్యదర్శులు పాల్గొన్నారు.

3 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

ప్రజాశక్తి - పార్వతీపురం

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు మార్చి 3 వరకు జరుగుతాయని ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విడుదల చేశారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. పొదుపు చేయడం నుండి బ్యాంకింగ్ ఆన్ లైన్ సైబర్ మోసాలు కూడా తెలియజేయాలని ఆయన సూచించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జె ఎల్ ఎన్ మూర్తి మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను ఫిబ్రవరి 26 నుండి మార్చి 3వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్, పదవినోదం తదితర అంశాలతో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ డిఆర్ఒ జి.కేశవనాయుడు, ఆర్‌డిఒ కె.హేమలత, జిల్లా పరిశ్రమల అధికారి ఎంవి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి - సీతంపేట

మండలంలోని పాత పనుకువలస సమీపంలో ఉన్న ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధన కేంద్రం వద్ద సోమవారం జీడి మామిడి యాజమాన్య పద్ధతులపై సీనియర్ శాస్త్రవేత్త అధిపతి పి.సీతారాం ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి పెద్ద పేట వ్యవసాయ పరిశోధన అధిపతి బివికె భగవాన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జీడి మామిడి పంటల్లో వేసుకోవాల్సిన రకాలు, యాజమాన్యం ఎరువులు గురించి వివరించారు. జీడి మామిడి పురుగులు, తెగులు గురించి తెలిపారు. మేలైన యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ విలువలు తెలియజేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పరిశోధన సంచాలకులు సురేష్ కుమార్, పిహెచ్ఒ గణేష్, చలపతిరావు, సీతారాం, లక్ష్మీనారాయణ, పిఎఒ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంఇఒ తనిఖీ

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

మండలంలోని పెదబొండపల్లి (రెగ్యులర్) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ- 1 సామల సింహాచలం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఎన్నికలకు సంబంధించిన మంచి నీరు, విద్యుత్, ఫాన్లు, మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం టీచర్ల డైరీలను, లెసన్ ప్లాన్లను తనిఖీ చేయగా, అన్నీ సక్రమంగా ఉండడంతో ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. వర్క్ బుక్ కరెక్షన్స్ పరిశీలించి పూర్తి స్థాయిలో పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఒకటి, రెండు తరగతుల విద్యార్థులతో తెలుగు, ఆంగ్ల పదాలను చదివించారు. ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనాభ్యసన సామగ్రి పరిశీలించి, తరగతి గదిలో ప్రదర్శించడం పట్ల హెచ్ ఎం.సుజాతను అభినందించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిఆర్‌టి ఎం.దీప్తి తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై అప్రమత్తం

ప్రజాశక్తి - సీతానగరం

వసతిగృహ విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ టి.జగన్ మోహనరావు ఆదేశించారు. మండలంలోని జోగింపేట పరిధిలో ఉన్న గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, కెజిబివి, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకులాలను సోమవారం ఆయన సందర్శించారు. విద్యార్థుల సిక్ రిజిష్టర్లు, ఆరోగ్య తనిఖీ వివరాల రికార్డులు పరిశీలించి ఏ విధమైన ఆరోగ్య సమస్యలు నమోదు అవుతున్నాయి, వారికివ్వబడిన చికిత్సా వివరాలు తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యల వివరాలు, పరీక్షల నివేదికలు సిక్ రిజిష్టర్‌లో స్పష్టంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. జ్వరాలు గుర్తించిన విద్యార్థులకు నిర్ధారణ పరీక్షలు వెంటనే జరిపి, తగు మందులు ఇవ్వాలన్నారు. క్షేత్ర స్థాయి వైద్య సిబ్బంది హాస్టళ్లను తరచుగా సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం పరిశీలించాలని ఆదేశించారు. సిక్ రూంల్లో మందులు, కిటికీలకు మెస్‌ల అమరిక తీరును ఆయన పరిశీలించారు. కిచెన్‌లో పరిశుభ్రత తీరును గమనించారు. వాడుక నీరు పరిసరాల్లో నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వైద్య, హాస్టల్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళు పోల వెంకట నాయుడు, జె.సంధ్య, కె.ఈశ్వరరావు, వైద్య సిబ్బంది శర్మ, చైతన్య, లావణ్య, హరికృష్ణ, హాస్టల్ ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్త తదితరులు ఉన్నారు.

ఆశ్రమ పాఠశాల సందర్శన

ప్రజాశక్తి - సీతంపేట

స్థానిక గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఎంపిడిఒ కె.గీతాంజలి సోమవారం సందర్శించారు. టెన్త్ విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ తీసుకున్నారు. విద్యార్థులు ఏ విధంగా పదో తరగతి పరీక్షలు ఉత్తీర్ణత చెందాలన్న అంశంపై పలు మెలకువలు చెప్పారు. ప్రణాళిక ప్రకారం చదివితే సులువుగా పదో తరగతి ఉత్తీర్ణత చెందవచ్చున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రరావు, డిప్యూటీ వార్డెన్ గాసియ్య తదితరులు ఉన్నారు.

In the Honourable Court of the 2nd Additional District Judge Parvatipuram O.S. 18/2023

Between:
Alugulu Viswanadham ....Plaintiff
And:
Alugulu Appa Rao and another ......Defendants

To,
D1. Alugula Appa Rao, S/o late Papayya, Kummari Veedhi, NARSIPURAM village, Parvatipuram Mandal.

Take notice that the above plaintiff has filed the suit seeking partition of the joint family properties mentioned in the schedule of the said plaint and the said suit has been posted to **07.03.2024** for your appearance before the above court at **10.30 am**.

Take notice that if you fail to attend the court on the day above mentioned either in person or through an authorized person, the matter will be heard and determined in your absence.

//By order of the Court//

P. Rajeswara Rao
Advocate
Parvatipuram PARVATIPURAM
Dt. 27.02.2024